www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 21, మార్చి 2025 | పేజీలు: 04



## పాఠశాలకు వంట సామగ్రి పంపిణీ చేసిన

# ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 20:

ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వంట సామగ్రిని పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశ స్విని రెడ్డి. గురువారం పెద్దవంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో వారు మా ట్లాడుతూ జిల్లాలోని 557 ప్రభుత్వ పాఠశా లలకు రూ.75లక్షల విలువైన వంట సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపి అందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ సామగ్రిని అందజేస్తున్నమని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలోనే ఈ వంట సామగ్రిని పంపిణీ చేస్తున్నామని,ఈ చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరు గైన భోజన సదుపాయం లభిస్తుందని, గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల బృందం, మండల పార్టీ నాయకులు, యువజన నాయ కులు, గ్రామ పార్టీ నాయకులు, మహిళ నాయ కులు, తదితరులు, పాల్గొన్నారు.






## రాజీవ్ యువ వికాస్‌తో ఆర్థిక చేయూత

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధులు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు
- ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల ద్వారా వారి దామాషా ప్రకారం ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుంది
- మంత్రి ధనసరి సీతక్క

(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి, సైదులు/మార్చి 20:

గురువారం మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం పరిధిలో లక్ష్మీనరసింహపురం, కోడిపుంజుల తండా, మొట్ల తిమ్మాపురం, కోటగడ్డ, కొత్తగూడెం మండలం గాంధీ నగర్ గ్రామాలలో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లతో కలిసి

మిగతా 2లో..



## అమృత్ పైప్‌లైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

# యశస్విని రెడ్డి



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)/మార్చి 20:

గురువారం తొర్రురు పట్టణంలోని హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.లి హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పనుల పురోగతిని తనిఖీ చేసి,త్వరితగతిన పనుల ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణంలోని తాగునీటి సమ స్య పరిష్కారానికి అమృత్ పైప్‌లైన్ ఎంతో కీలకమని,నిర్దేశిత గడువులోనే పను లు పూర్తి చేయాలని సూచించారు. తొర్రూరు మిగతా 2లో..

# రాజీవ్ యువ వికాస్‌తో యువతకు ఆర్థిక చేయూత







(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని లక్ష్మీనర సింహపురంలో మూడు కోట్లతో నిర్మాణం, కోడిపుంజుల తండాలో కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు రోడ్ల నిర్మాణం, మొట్ల తిమ్మాపురంలో రెండు కోట్లతో వంతెన నిర్మాణం, కోట గడ్డలో 4.72 లక్షలతో రోడ్ల విస్తరణ తదితర అభివృద్ధి పనులు శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు పట్టణాలు అనే తేడాలు లేకుండా అభివృద్దె ధ్యేయంగా పనిచేస్తుందని అందులో గిరిజన గ్రామాల ప్రజలు సౌకర్యార్థం అంతర్గత రోడ్ల నిర్మాణం విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు చేయూతను అందించడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, యువ వికాసం పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల యువతకు నాలుగు లక్షల ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని, మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను కల్పిస్తూ, అండగా ఉంటున్నామని, ఐటిడిఎ పరిధిలోని గిరిజన గ్రామాలలో సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు వివిధ సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కొత్తగూడెం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గిరిజన ఆశ్రమ సంక్షేమ ఉన్నత పాఠశాల కాలేజ్లలో జగతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కంప్యూటర్లను అందజేశారు, ఆసక్తితో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. రైతు వేదికలో ఆడపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వాటి ద్వారా ఆడపడుచులు గౌరవప్రదంగా ఉందన్నారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, జిల్లాలోనీ తన నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల, నిర్మాణం ,వంతెనల నిర్మాణం వివిధ అభివృద్ధి పనులకు సుమారు 10 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయడం సంతోషకరంగా ఉందని, బయ్యారం పెద్ద చెరువును ఆధునికరించాలని, నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, సంబంధిత ఉన్నత అధికారులు, మూల మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అమృత్ పైప్‌లైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణంలోని పెద్దచేరువ వద్ద మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం %ఖఖీ×ణజ% నిధుల ద్వారా రూ. 5 కోట్లు మంజూరు చేసిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రాజెక్టు,మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో ప్రజలకు విశ్రాంతి కోసం ఒక అందమైన విహార స్థలం లభిస్తుందని,పర్యాటక అభివృద్ధి,నీటి నిల్వ సామర్థ్యం పెంపు,గ్రీనరీతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తాయని,ఎమ్మెల్యే పనుల నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,పనులను వేగంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,పట్టణ నాయకులు, స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.



## ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి:డివైఎఫ్ఐ

- అచ్చంపేట నూతన డివిజన్ కమిటీ డివిజన్ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మర్చి 20:


ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీని జిల్లా అధ్యక్షుడు వర్ధన్ సైదులుఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడుగా రంజిత్ కుమార్ డివిజన్ కార్యదర్శిగా మహేష్ డివిజన్ ఉపాధ్యక్షులు సాయి డివిజన్ సహాయ కార్యదర్శి కొండల్ కమిటీ సభ్యులుగా మధు ఆంజనేయులు రవి సంజు కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని తుంగలో తొక్కడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి 4000 రూపాయలని తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిరుద్యోగ భృతి ఇవ్వక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపలేకపోవడంతో నిరుద్యోగులు నిరాశతో ఉన్నారని వారు గుర్తు చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలని స్థాపించి నల్లమల నిరుద్యోగులకి ఉపయోగ అవకాశాలు కల్పించాలని అధికారులకు సూచించారు నిరుద్యోగులకి చదువుకోవడానికి కోచింగ్ సెంటర్లని ఏర్పాటు చేయాలని అధికారులని కోరారు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుంటే నిరుద్యోగులు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## 'పది' పరీక్షలకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ టోప్పో,

(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు/మార్చి 20:

గురువారం మహబూబాబాద్, కేసముద్రం, ఇనుగుర్తి, మండలలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఎంపికైన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఏలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్ష జరిగే సమయాలలో పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ల మూసివేత, 144 సెక్షన్ విధించడం, తదితర అన్ని విషయాలు సంబంధిత తహసిల్దారులు, చీఫ్ సూపర్డెంట్స్, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పరీక్షలు సమయాలలో ప్రమాణ సదుపాయం టైం టు టైం బస్సులు నడపాలని తెలిపారు. వేసవి కాలంలో నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు, ఓ ఆర్ ఎస్, అందుబాటులో ఉండాలని సూచించారు.





# అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని మృత్యుంజయ హోమం

**– ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో**

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ మార్చి 20**



సిరిసిల్ల ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో వేద పండితుల మధ్య శాస్త్రకంగా మృత్యుంజయ హోమము కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. హైదరాబాద్ లో గుండె సంబంధిత శాస్త్ర చికిత్స పొందిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో అచ్చంపేట నియోజకవర్గం ప్రజలకు సేవ అందించాలని ఉద్దేశంతో ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బేరం మాధవరెడ్డి మరియు పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మధ్య శాస్త్రకంగా మృత్యుంజయ హోమం కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఎమ్మెల్యే డాక్టర్ చెప్పుడు వంశీకృష్ణ త్వరగా కోలు కోరే ప్రజా జీవితంలో త్వరగా రావాలని అచ్చంపేట నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు దేవుడి దయ వల్ల సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రజా జీవితంలోకి రావాలని ఆయన ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఛత్రు నాయక్ అచ్చం పేట మండలం మాజీ ఎంపీపీ రామనాథం మున్సి పల్ కౌన్సిలర్ గౌరీశంకర్ ఉమామహేశ్వర దేవ స్థాన పాలక మండలి సభ్యులు పవన్ వినోద్ కాం గ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు

**–మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



నేటి నుంచి పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి వెళ్లే ముందు హాల్ టికెట్, పెన్ను, పెన్సిల్, ప్యాడ్, రబ్బర్ ఇతర అవసరమైన వస్తువులు ఉన్నది లేనిది సరిచూసుకోవాలని కోరారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉదయం అల్పాహారం తిని వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు డిజిటల్ వాచీలు తీసుకు వెళ్ళవద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి వెళ్లిన తర్వాత ఓఎంఆర్ షీట్, ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా సరిచూసుకొని హాల్ టికెట్ నెంబర్ వేసిన తర్వాత పరీక్ష రాయాలని సూచించారు.



# నల్లచెరువు ట్యాంక్ బండ్ పై ఓపెన్ జిమ్

**–పనులను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నల్లచెరువు ట్యాంక్ బండ్ ను సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. నల్లచెరువు ట్యాంక్ బండ్ పై వనపర్తి మున్సిపాలిటీ ద్వారా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లచెరువు ట్యాంక్ బండ్ ని ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. కట్టకు ఇరువైపులా అందమైన ఆర్చ్ నిర్మించాలని, భారీ వాహనాలు వెళ్లకుండా గేటు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా ఉండేందుకు చెట్లను నాటాలని అన్నారు. ఓపెన్ జిమ్ ప్రదేశంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు వ్యాయామము వాకింగ్ చేసుకునే వారికి అనుకూలంగా చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే వారం పది రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. వసతిగృహ భవనము సందర్శన రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనకవైపున ఉన్న వసతి గృహ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు వసతి కల్పించేందుకు అనుగుణంగా అన్ని పనులు పూర్తయినాయా లేదా అని పరిశీలించారు. ఇంకా ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి డిఈఈ సీతారామస్వామి, తహసిల్దార్ రమేష్

# పంటలను కాపాడేలా చర్యలు చేపట్టాలి

**–జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



జిల్లాలో ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటలను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

జిల్లాలో కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల కింద వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొన్నదని మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ విద్యుత్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సమస్యను పరిష్కరించి పంటను కాపాడుకునే ప్రయత్నం చేద్దామని సూచించారు.

త్వరలో పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అందువల్ల వెంటనే దొడ్డు రకం, సన్న రకం ధాన్యాన్ని ఏ విధంగా గుర్తించాలి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉండాలి అనే విషయాల పై వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తిర్ణాధికారులు శిక్షణ పొందిన అనంతరం వారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**పామాయిల్ సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి**

సరైన సాగునీరు లేక బోర్ల కింద వరి పంట సాగు చేస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారు పామాయిల్ సాగు చేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. రైతులకు ఇదేవిషయాన్ని అవగాహన కల్పించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగు మొదలు నాలుగు సంవత్సరాల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంట చేసుకునే అవకాశంతో పాటు పంటను కంపెనీ వారే కొనుగోలు చేస్తారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు చూసుకుంటే 35 సంవత్సరాల పాటు లాభాలను ఆర్జించవచ్చని తెలిపారు. జిల్లాలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. రైతులను ఇప్పటికే సాగు చేస్తున్న పామాయిల్ తోటలకు తీసుకువెళ్ళి చూపించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఏ.డి. లు మహిత, చంద్రశేఖర్, దామోదర్, ఉద్యానవనం, వ్యవసాయ శాఖ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం

**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 20**



రాష్ట్ర బడ్జెట్లో బీసీ నిధులు తగ్గింపుపై భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా నాయకులు జంజిరాల విజయకుమార్ మాట్లాడుతూ మేమెంతో మాకంత సామాజిక న్యాయం సమాన వాటా దక్కాల్సిందే. ఈరోజు రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-2026 ఉన్న వార్షిక 3,04,965 కోట్ల బడ్జెట్లో జనాభాలో సగానికి పైగా ఉన్న 56.39 శాతంగా ఉన్న బీసీలకు కేవలం భిక్ష వేసినట్లు 11,405 కోట్లు మాత్రమే ఇచ్చి బీసీల గొంతు కోశారని,56% ఉన్న బీసీ కులాలకు రెండున్నర శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించడంసిగ్గుచేటు.రాష్ట్రంలో పన్నులు అధిక మొత్తంలో కట్టేది బీసీలు మాత్రమే మన సంక్షేమానికి అరకొర నిధుల బడ్జెట్ మన వాటా పెంచాల్సిందే బడ్జెట్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలి మేమెంతో మాకంత సామాజిక న్యాయం సమాన వాటా దక్కాల్సింది లేదంటే రాష్ట్రంలో బీసీల దమ్మేందో చూడాల్సి ఉంటుంది. అప్పులు బీసీలకు సంపద అగ్రవర్ణాలకా??లి బీసీలకు ఇచ్చేది బిచ్చం కాదు ఇది మా హక్కు బీసీలను ఇంకా ఎన్ని రోజులు మోసం చేస్తారు 56% ఉన్న బీసీలకు రెండున్నర శాతం నిధులా సగానికి పైగా పన్నులు కట్టేది బీసీలు కాదా అని అన్నారు.

# పోలీసులు శాంతి భద్రతలను కాపాడుతూనే తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి





## -ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పోలీసులు శాంతిభద్రతలను కాపాడుతూనే తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అధ్యక్షతన గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో మలక్ పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటు కలెక్టర్ ఆదర్శ్ సురభి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పోలీసు శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తోందని, శాంతి భద్రతలు కాపాడటంలో 24 గంటలు శ్రమిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని కలెక్టర్ కూడా విద్యా వైద్యంపై దృష్టి సారించారని తెలిపారు. వనపర్తి జిజిహెచ్, ఎం సి హెచ్ కు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని పెబ్బేరు కు 30 పడకల ఆసుపత్రి వనపర్తిలో 500 పడగల ఆసుపత్రి నిర్మించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని వారు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్య శిబిరాలు దోహదం చేస్తాయని చెప్పారు. ఆరు నెలలు లేదా ఏడాదికి ఒక్కసారైనా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయాలను అమలు పరచడంలో పోలీసులు కీలకంగా వ్యవహరిస్తున్నారని అలాగే పోలీసులు ఐరన్ హ్యాండ్ ఆఫ్ ద స్టేట్ అన్నారు. మెగా వైద్య శిబిరంలో పోలీసు సిబ్బందికి ఏవైనా సమస్యలు నిర్ధారణ అయితే ఉచిత శాస్త్ర చికిత్సలు అందించేందుకు పోలీసు శాఖ సహకరిస్తుందని తెలిపారు. ఏ ఆర్ విభాగానికి అడిగిన వెంటనే పది లక్షలు డిఎస్పి భవనానికి సహకారం అందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు,బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ ఐఎంఏ జిల్లా అధ్యక్షులు బాబు, డాక్టర్ ఇంద్రనీల్, డీఎస్పీ వెంకటేశ్వరరావు అదనపు ఎస్పి (ఏఆర్) వీరారెడ్డి, ఉమామహేశ్వర్ రావు సిఐ లు కృష్ణ, రాంబాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నిఖార్సయిన ఉద్యమ లీడర్

## ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... రాగిరి మోహన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:**

తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా పోరాటాల శిఖరం, నిఖార్సయిన ఉద్యమ లీడర్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా నాచారం డివిజన్ బిజెపి నాయకులు శామీర్ పేట లోని వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ఉప్పల్ మహిళా కన్వీనర్ అనిత పద్మారెడ్డి, బిజెపి నాయకులు మల్కా ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలు, వరలక్ష్మి, ఆనంద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చావా సినిమా జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది

## -విద్యార్థులకు, జాతీయ భావం కలిగిన వారికి ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



చావా సినిమా జాతీయ భావాన్ని పెంపొందిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అన్నారు. హిందూ హృదయ సామ్రాట్ మరాఠా పోరాటయోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించిన దేశభక్తి మూవీ చావా సినిమాను గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ లో ఉదయం ప్రదర్శనను సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు, జాతీయ భావాలు గల యువకులకు ఉచితంగా ఏర్పాటు చేయించి విద్యార్థులతో పాటు సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తరువాత అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు చత్రపతి శివాజీ మహారాణ ప్రతాప్ శంబాజీ మహారాజ్ లాంటి పోరాటయోధుల చరిత్రలను వక్రీకరించి ముస్లింలు, మొగలుల పాలనను చరిత్ర పాఠాలలో చేర్పించి హైందవ పోరాటయోధుల చరిత్రను మరుగున పడేయడం జరిగిందని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రం నేటి యువతీ యువకులలో జాతీయ భావం పెంపొందించే విధంగా అద్భుతంగా సినిమా తీయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చావా మూవీని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేయించి తద్వారా దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా ఆలోచించాలని డిమాండ్ చేశారు.

సినిమా వీక్షించిన వారిలో ఓబీసీ మోర్చా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షుడు ఎద్దుల రాజు మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నవీన్ చారి ఉందే కోటి అంజి ఎల్ల స్వామి దుప్పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆత్మ బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

## టీ పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్.. హెచ్ ఆర్ మోహన్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో బిల్లు పాస్ చేస్తూ చట్టబద్ధత కల్పించినటువంటి సీఎం రేవంత్ రెడ్డి, చరిత్రలో చరిత్ర కారుడుగా నిలిచిపోతారని టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ హెచ్ఆర్ మోహన్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు నాచారం డివిజన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి, అదేవిధంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం హెచ్ఆర్ మోహన్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాల అనుగుణంగా విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి ,రాహుల్ గాంధీకి, తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రులందరికి, అసెంబ్లీ స్పీకర్ కు, శాసనసభ్యులందరికీ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి.కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి, నూతనకంటి రాజు, మామిడాల సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్, నరేష్, గద్ద క్రాంతి, రామ్ రెడ్డి, బండారి రఘు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను దైవాలుగా భావించాలి




## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రజిని

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను దైవాలుగా భావించి వారికి వృద్ధాప్య వయసులో సేవ చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి లోని సీనియర్ సిటిజన్ ఫోరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులకు కనీస అవసరాలను తీర్చకపోయినా వారికి గృహంలో స్థానం కల్పించకపోయినా సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 ప్రకారం రూరల్ డెవలప్మెంట్ అధికారికి తమ పిల్లలనుండి నెలకు సరిపడు డబ్బులు ఇప్పించాలని మెయింటెనెన్స్ కంప్లైంట్ ఇవ్వవచ్చునన్నారు. అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ కోరవచ్చుని, పిల్లలు లేని వారి ఆస్తి తదనంతరం ఎవరికి చెందుతుందో వారి ద్వారా కూడా మెయింటెనెన్స్ కోరవచ్చుని దత్తత తీసుకున్న పిల్లల నుండి కూడా మెయింటెనెన్స్ కోరవచ్చు అని తెలియజేశారు. ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు గురించి ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు , విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ కౌన్సిల్ ఎం రఘు, జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు మండల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నాగేంద్రం గౌడ్ పాల్గొన్నారు.